# ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (ఏపీ సిఆర్డీఏ)

**కమిషనర్ కార్యాలయము**
5వ ఫ్లోర్, రాయపూడి పోస్ట్, తుళ్లూరు మండలం
అమరావతి – 522237

**ప్రచురణార్థము**

**తేదీ:** 23.01.2026

రాజధాని రైతులకు ఈ- లాటరీ విధానంలో 496 రిటర్నబుల్ ప్లాట్ల కేటాయింపు

ప్రజారాజధాని అమరావతి నిర్మాణానికి  భూములిచ్చిన 275 మంది రైతులకు శుక్రవారం రాయపూడిలోని ఏపీ సిఆర్డిఏ ప్రధాన కార్యాలయంలో ఈ- లాటరీ విధానం ద్వారా 496 రిటర్నబుల్ ప్లాట్లను కేటాయించారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు కురగల్లు 1& 2, పెలగపూడి, మందడం 1& 2, నిడమర్రు 1& 2, పెనుమాక, తుళ్లూరు 1& 2, నెక్కల్లు, అనంతవరం, నేలపాడు, దొండపాడు, పిచ్చుకలపాలెం, లింగాయపాలెం, ఉద్దండరాయునిపాలెం, మల్కాపురం గ్రామ రైతులకు ఈ- లాటరీ నిర్వహించి 80 మంది రైతులకు 115 ప్లాట్లు కేటాయించగా..మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు..ల్యాండ్ పూలింగ్‌లో 9.14 కింద 2015 నుంచి రాజధాని నిర్మాణానికై భూములు అందజేసిన ఉండవల్లి గ్రామానికి చెందిన రైతులకు ఈ- లాటరీ విధానంలో.. 195 మంది రైతులకు ఈ రోజున CRDA అధికారులు 381 నివాస, వాణిజ్య ప్లాట్లను కేటాయించారు.

ఈ- లాటరీకి హాజరైన రైతులకు ఆన్‌లైన్ ర్యాండమ్ సిస్టం ద్వారా నివాస, వాణిజ్య ప్లాట్లకు ముందుగా ట్రైల్ రన్ వేసి తర్వాత ప్రత్యక్ష లాటరీ ప్రక్రియను చేపట్టడం జరిగింది. రిటర్నబుల్ ప్లాట్లు పొందిన రైతులకు సిఆర్‌డిఏ అధికారులు ప్రొవిజనల్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్(క్యాపిటల్ సిటీ) వసంతరాయుడు గారు మాట్లాడుతూ.. ప్లాట్లు పొందిన రైతులకు భౌగోళికంగా వారి ప్లాట్లు ఎక్కడ కేటాయించబడ్డాయో వివరించడానికి జి.ఐ.ఎస్. సిబ్బంది, గ్రామ సర్వేయర్లను నియమించామన్నారు. రిటర్నబుల్ ప్లాట్లు పొందిన రైతులు రిజిస్ట్రేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని కోరారు. ప్లాట్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియకు ఎలాంటి రుసుము వసూలు చేయబడదన్నారు.

ఈ కార్యక్రమంలో CRDA ప్లానింగ్ విభాగ డైరెక్టర్(FAC) బి. సురేష్ కుమార్,  స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఎం.శేషిరెడ్డి, ఏ.జి.చిన్నికృష్ణ, పి. పద్మావతి, జి.రవీందర్, బి.సాయిశ్రీనివాస నాయక్, కె.ఎస్. భాగ్యరేఖ, ఇతర అధికారులు, సిఆర్డిఏ సిబ్బంది పాల్గొన్నారు.

**కమిషనర్ కార్యాలయం,**
**ఏపీ సిఆర్డీఏ**

ఆంధ్రప్రభ
Estd. 1938
www.prabhanews.com
Journalism first!

# రాజధాని రైతులకు ఈ-లాటరీలో 496 రిటర్నబుల్ ప్లాట్ల కేటాయింపు

**అమరావతి, ఆంధ్రప్రభ ప్రతినిధి:** రాజధాని అమరావతి నిర్మాణానికి భూములిచ్చిన 275 మంది రైతులకు శుక్రవారం రాయపూడిలోని ఏపీ సీఆర్డీఏ ప్రధాన కార్యాలయంలో ఈ- లాటరీ విధానం ద్వారా 496 రిటర్నబుల్ ప్లాట్లను కేటాయించారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు కురగల్లు 1,2 వెలగపూడి, మందడం 1,2 నిడమర్రు 1, 2 పెనుమాక, తుళ్లూరు 1,2 నెక్కల్లు, అనంతవరం, నేలపాడు, దొండపాడు, పిచ్చుకలపాలెం, లింగాయపాలెం, ఉద్ధండరాయునిపాలెం, మల్కాపురం గ్రామ రైతులకు ఈ- లాటరీ నిర్వహించి 80 మంది రైతులకు 115 ప్లాట్లు కేటాయించగా.. మధ్యా హ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు..ల్యాండ్ పూలింగ్‌లో 9.14 కింద 2015 నుంచి రాజధాని నిర్మాణానికై భూములు అందజేసిన ఉండవల్లి గ్రామానికి చెందిన రైతులకు ఈ- లాటరీ విధానంలో.. 195 మంది రైతులకు అధికారులు 381 నివాస, వాణిజ్య ప్లాట్లు కేటాయించారు. ఈ-లాటరీకి హాజరైన రైతులకు ఆన్‌లైన్ ర్యాండమ్ సిస్టం ద్వారా నివాస, వాణిజ్య ప్లాట్లకు ముందుగా ట్రైల్ రన్ వేసి తర్వాత ప్రత్యక్ష లాటరీ ప్రక్రియ నిర్వహించారు. . రిటర్నబుల్ ప్లాట్లు పొందిన రైతులకు అధికారులు ప్రొవిజనల్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ (క్యాపిటల్ సిటీ) వసంతరాయుడు మాట్లాడుతూ.. ప్లాట్లు పొందిన రైతులకు భౌగోళికంగా వారి ప్లాట్లు ఎక్కడ కేటాయించిందీ వివరించేందుకు జీఐఎస్ సిబ్బంది, గ్రామ సర్వేయర్లను నియమించామన్నారు. రిటర్నబుల్ ప్లాట్లు పొందిన రైతులు రిజిస్ట్రేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని కోరారు. ప్లాట్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియకు ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదన్నారు.

